# జాతీయ చేనేత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన భక్త మార్కండేయ పద్మశాలి సంఘం






**మంచిర్యాల, ఆగస్టు 7 నేటి ప్రభాత సూర్య:** జాతీయ చేనేత దినోత్సవం పురస్కరించుకొని మంచిర్యాల జిల్లా కేంద్రంలో గురువారం రోజు శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి స్వచ్ఛంద సేవా సంఘం ఆధ్వర్యంలో 11వ జాతీయ చేనేత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హాజీపూర్ మండలంలోని పడ్తనపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ చేనేత కార్మికులు చిందం లింగయ్య, అంకం లచ్చయ్యలను ఘనంగా సన్మానించారు. వారికి పూల బోకేలు అందించి శాలువాలు కప్పి సమాజం పట్ల వారి సేవలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న సంఘం నాయకులు మాట్లాడుతూ, "చేనేత అంటే వృత్తి కాదు, అది మన అస్తిత్వం. చేనేత అంటేనే చైతన్యం. కానీ ఈ వృత్తిలో ఉన్న వారిని ప్రభుత్వాలు ఓట్ల కోసం వాడుకుంటున్నాయి తప్ప వారి సంక్షేమం కోసం దృష్టి పెట్టడం లేదు" అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే చేనేత కార్మికుల కోసం రూ. 1,000 కోట్ల ప్రత్యేక బడ్జెట్‌ను విడుదల చేయాలని, చేనేత వస్త్రాలపై ఉన్న జీఎస్టీని పూర్తిగా రద్దు చేయాలని, జాతీయ చేనేత బోర్డును తిరిగి స్థాపించాలని డిమాండ్ చేశారు. చేనేత కార్మికుల భవిష్యత్తు కోసం ఉద్యమం కొనసాగుతుందని చెప్పారు. "పద్మశాలీయులు రాజకీయాలకు అతీతంగా ఏకం కావాలి. రాబోయే సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్‌పీటీసీ ఎన్నికల్లో తమ సామర్థ్యాన్ని చాటుకోవాలి" అంటూ తెలంగాణ రాష్ట్ర చేనేత ఉద్యమ పితమహుడు కొండా లక్ష్మణ్ బాపూజీ స్ఫూర్తితో ఉద్యమించాలని పిలుపునిచ్చారు. చేనేత వస్త్రాలే మన పౌరుషాన్ని, మన పౌరసత్వాన్ని సూచిస్తాయని, అందువల్ల నేత కళను ప్రోత్సహించేందుకు చేనేత వస్త్రాలను ధరించాలని, నేత కార్మికులకు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో భక్త మార్కండేయ పద్మశాలి స్వచ్ఛంద సేవా సంఘం అధ్యక్షుడు, జిల్లా బీసీజెఏసి నాయకుడు గజెల్లి వెంకటయ్య, పడ్తనపల్లి మాజీ సర్పంచ్ అంకం కృష్ణమూర్తి, పద్మశాలి సంఘం రాష్ట్ర నాయకులు అడిచర్ల సాగర్ (టీచర్), కె. మమత రాణి (లెక్చరర్), సంఘం నాయకులు చెరుకు నారాయణ, చెట్టు పెల్లి లక్ష్మిరాజం, దాసరి మల్లయ్య, చిందం రాజలింగు, తిరుపతి, లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రిలో "రాఖీ" సందడి

- కిక్కిరిసిన పెద్ద బజార్
- కొనుగోలు దారులతో దుకాణాలు కలకల





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (నేటి ప్రభాత సూర్య):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని రాఖీ సందడి మొదలైంది. శనివారం రాఖీ పండుగ ఉండడంతో మహిళలు దుకాణాలకు వచ్చి రాఖీలను కొనుగోలు చేస్తున్నారు. కార్పొరేషన్ పరిధిలోని పెద్ద బజార్ చిన్న బజార్ ఎంజి రోడ్ గణేష్ టెంపుల్ ఏరియా తదితర ప్రాంతాలలో రాఖీ దుకాణాలు వెలిశాయి. గత రెండు రోజుల నుండి రాఖీలకు గిరాకి పెరిగింది. దీంతో రాఖీ దుకాణాలు కళకళలాడుతున్నాయి. చిన్నారుల నుండి మొదలుకొని పెద్దల వరకు వివిధ రకాల రాఖీలను దుకాణదారులు అందుబాటులో ఉంచారు. రాత్రి సమయంలో రాఖీల దుకాణాలకు విద్యుత్ లైటింగ్ ఏర్పాటు చేయడంతో ఆకాతులతో రాఖీ దుకాణాలు ఆకర్షణగా కనిపిస్తున్నాయి.

# నూతన సబ్ కలెక్టర్ మనోజ్ బుగ్గ రాజేశ్వరస్వామి ఆలయంలో పూజలు



**మంచిర్యాల జిల్లా, ఆగస్టు 7నేటి ప్రభాత సూర్య:** బెల్లంపల్లి సబ్ కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టనున్న మనోజ్ బుగ్గ గ్రామంలోని శ్రీ బుగ్గ రాజేశ్వరస్వామి ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తల్లిదండ్రులతో కలిసి ఆలయానికి విచ్చేసిన ఆయన, పంచామృత రుద్రాభిషేకం చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మూడు గుట్టల మధ్య విరాజిల్లుతున్న బుగ్గ శివాలయం ఎంతో మహిమాన్వితమైనదని, ఇలాంటి పవిత్ర స్థలాన్ని దర్శించడం ఎంతో సంతోషాన్ని కలిగించిందన్నారు. ప్రజల అభివృద్ధికి కృషి చేస్తానని, సేవా దృక్పథంతో పనిచేస్తానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. అలాగే, ఆలయ కమిటీ సభ్యులు సబ్ కలెక్టర్‌ను సత్కరించి ఆశీర్వచనాలు అందజేశారు.

# అంబులెన్సులోనే తల్లి ప్రసవం.. బిడ్డ క్షేమం



**మంచిర్యాల జిల్లా, ఆగస్ట్ 7 నేటి ప్రభాత సూర్య:** భీమారం మండలం మద్దికల్ గ్రామానికి చెందిన గర్భిణి అలం అనిత. గురువారం ఉదయం 6 గంటల సమయంలో పురిటినొప్పులతో బాధపడుతుండగా 108 అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చారు. స్పందించిన అంబులెన్స్ భీమారం నుంచి వచ్చి ఆమెను ఆసుపత్రికి తరలిస్తున్న సమయంలో మార్గమధ్యంలో పురిటినొప్పులు ఎక్కువయ్యాయి. ఈ నేపథ్యంలో మాతా శిశువులకు ఇబ్బంది కలగకుండా ఈ ఎన్ టి రమేష్, పైలట్ మహేష్ సకాలంలో స్పందించి అనితకు అంబులెన్సులోనే సుఖప్రసవం జరిపించారు. అనంతరం తల్లి, బిడ్డను మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి భద్రంగా తరలించారు. ప్రస్తుతం ఇద్దరూ క్షేమంగా ఉన్నారని వైద్యులు తెలిపారు. అంబులెన్స్ సిబ్బంది వేగంగా స్పందించి మానవత్వాన్ని చాటారని గ్రామస్తులు అభినందిస్తున్నారు.

# నల్ల బ్యాడ్జీలు ధరించి కార్మికుల ఆందోళన

**మంచిర్యాల జిల్లా, ఆగస్టు 7 నేటి ప్రభాత సూర్య:**



మందమర్రి సింగరేణి ఏరియాలోని కే కే-5 గనుల వద్ద ఐఎన్‌టీయూసీ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి ఆందోళన నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఫిట్ కార్యదర్శి సదయ్య నేతృత్వంలో నిర్వహించగా, యూనియన్ చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ నరేందర్ ముఖ్యంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "మెడికల్ అటెండెన్స్ రూల్స్‌ను కార్మికులకు అనుకూలంగా మార్చాలి. కార్మికుల స్వంతింటి కలను నెరవేర్చేలా చర్యలు తీసుకోవాలి. పెర్క్స్‌పై ఐటీ మాఫీ ఇవ్వాలి. సంస్థ లాభాల్లో కార్మికులకు కనీసం 35 శాతం వాటా ఇవ్వాలి" అని డిమాండ్ చేశారు. అలాగే మారుపేర్ల సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు.

# ఆర్కేపి ప్రగతి కాలనీలో కలకలం సృష్టించిన తాడి జెర్రీ పాము

**ఆర్కేపి ప్రగతి కాలనీలో కలకలం సృష్టించిన తాడి జెర్రీ పాము**

**తీవ్ర భవందోళనలకు గురి చేస్తున్న మరోసారి ఆ పాములు**

**స్నేక్ క్యాచర్స్ చాపిడి రాజేందర్ ఆ పామును చాక చక్యంగా పట్టుకున్నడు.**



**మంచిర్యాల జిల్లా నేటి ప్రభాత సూర్య: ఆగష్టు, 7:** రామకృష్ణాపూర్ పట్టణంలో గల ప్రగతి కాలనీలోని స్పెషల్ డి-59 నెంబర్ గల క్వాటర్ లో గురువారం మధ్యాహ్నం చాలా పొడవుగా ఉన్న పెద్ద తాడి జెర్రీ పాము స్థానిక ప్రజలను భయాందోళనకు గురి చేసింది. ఆ క్రమంలో చూస్తే.. వారం రోజుల క్రితమే ఆ క్వార్టర్ ప్రక్కన క్వాటర్ లోనే ఒక భారీ విష సర్పము గల కొండచిలువ సంచరించిన విషయం తెలిసిందే. ఆ కొండచిలువను రామకృష్ణాపూర్ లోని ఆర్కే- 4 గడ్డ ప్రాంతానికి చెందిన స్నేక్ క్యాచర్స్ పట్టుకొని అడవిలో వదిలిపెట్టారు. ప్రధానంగా ఈరోజు కూడా చాలా పొడవుగా ఉన్న బలమైన తాడి జెర్రీ పాము అక్కడి ఇంట్లోకి రావడం చూసిన స్థానికులు తక్షణమే స్నేక్ క్యాచర్స్ కాబడిన శ్రీరాంపూర్ లోని ఆర్కే ఏడు గనిలో పనిచేసే సింగరేణి ఉద్యోగి కాబడిన చాపిడి రాజేందర్ కు సమాచారం అందించారు. దాంతో వెంటనే రాజేందర్ అక్కడి ఇంటికి చేరుకొని ఆ పామును చాలావరకు చాకచక్యంగాపట్టుకున్నాడు. ముఖ్యంగా వారం రోజులుగా అక్కడి ప్రదేశంలో పాములు సంచరిస్తుండడంతో ఆ ప్రాంతానికి చెందిన ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురి అవుతున్నారు. అయితే అక్కడి ప్రదేశంలో ఏపుగా పెరిగిన చెట్లను కొంతవరకు ఇటీవల కాలంలో సంబంధిత అధికారుల ఆదేశాలతో లేబర్స్ తీసివేయడం వలన ఆ పొదల్లో ఉన్న పాములు కాస్తా ఒక్కొక్కటి అక్కడి ఇండ్లలోకి వస్తున్నట్లు స్థానిక ప్రజలు వాపోయారు. ఆ సందర్భంగా చాపిడి రాజేందర్ మాట్లాడుతూ.. పాముల విషయంలో జాగ్రత్తగా ఉండాలని చీకటి సమయంలో ప్రస్తుత వర్షాకాలంలో బయటకు వెళ్లకుండా చుట్టుపక్కల చూస్తూ జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. అలాగే పాములు ఎవరికైనా కనపడిన వెంటనే స్నేక్ క్యాచర్స్ కాబడినటువంటి చాపిడి రాజేందర్ లేదా కామెర రాజేందర్ అనే సింగరేణి ఉద్యోగులు కాబడిన వాళ్ళ యొక్క సెల్ నెంబర్లు 9 55 0 4 5 2 7 9 1అనే సొంత సెల్ నెంబర్కు వెంటనే కాల్ చేయాలని దాంతో 24/7 అందుబాటులో ఉంటామని ఆయన తెలిపారు. ఆ పట్టుకున్న తాడిజెర్రి పామును తీసుకువెళ్లి అడవిలో వదిలిపెట్టడం జరిగింది.

# తాగి వాహనం నడిపితే కఠిన చర్యలు తప్పవు: జన్నారం ఎస్ఐ అనూష




**మంచిర్యాల జిల్లా, ఆగష్టు 7 నేటి ప్రభాత సూర్య:** మద్యం సేవించి వాహనం నడిపితే కఠిన చర్యలు తప్పవని జన్నారం ఎస్ఐ జి.అనూష హెచ్చరించారు. రోడ్డు భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను ఖచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉందన్నారు. వాహనదారులు వాహనానికి సంబంధించిన పూర్తి పత్రాలు జత చేసుకుని ప్రయాణించాలి. ముఖ్యంగా వాహన ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్ ధరించడం వంటి నిబంధనలు తప్పనిసరిగా పాటించాల్సిన అవసరం ఉందన్నారు. పెండింగ్‌లో ఉన్న ట్రాఫిక్ ఛలాన్లు ఉంటే వాటిని చెల్లించాలని సూచించారు. ప్రత్యేకంగా మైనర్లు వాహనాలు నడిపినట్టయితే, సంబంధిత వాహనాన్ని సీజ్ చేస్తామని ఆమె స్పష్టం చేశారు. అంతేకాదు, అలాంటి వాహనాలను ఇచ్చిన తల్లిదండ్రులు లేదా యజమానులపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# సింగరేణి సీపీఆర్వో సుభానికి జాతీయ స్థాయి ఉత్తమ పిఆర్ మేనేజర్ పురస్కారం

**సీఎండీ ఎన్. బలరామ్ అభినందనలు**






**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా(నేటి ప్రభాత సూర్య):** సింగరేణి సంస్థలో ముఖ్య ప్రజా సంబంధాల అధికారి, జీఎం(కో ఆర్డినేషన్) ఎస్.డి.ఎం సుభాని ప్రతిష్టాత్మక డాక్టర్ సివి నరసింహారెడ్డి-పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా వారి జాతీయ స్థాయి ఉత్తమ పిఆర్ మేనేజర్-2025 పురస్కారం అందుకున్నారు.

హైదరాబాద్ లో గురువారం ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ హాల్ లో జరిగిన నేషనల్ పబ్లిక్ రిలేషన్స్ ఎడ్యుకేషన్ డే ఉత్సవంలో ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ ఘంటా చక్రపాణి ఈ అవార్డును ఎస్.డి.ఎం.సుభానికి ప్రదానం చేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టూరిజమ్ అండ్ హాస్పిటల్ మేనేజ్మెంట్ (నిథమ్) డైరెక్టర్ ప్రొఫెసర్ వెంకట రమణ, పిఆర్ఎస్ఐ జాతీయ అధ్యక్షులు డాక్టర్ అజిత్ పాఠక్, పబ్లిక్ రిలేషన్స్ వాయిస్ పత్రిక ఎడిటర్ వై.బాబ్జి, పిఆర్ఎస్ఐ హైదరాబాద్ ఛాప్టర్ అధ్యక్షులు యాదగిరి తదితరులు పాల్గొన్నారు. సింగరేణి సంస్థలోని 12 ఏరియాలలో ప్రజా సంబంధాలను పటిష్టంగా నిర్వహిస్తూ సంస్థ లక్ష్యాలకు అనుగుణంగా పనిచేస్తూ కార్మికులను చైతన్యపరచడంలో సమాజంలో మంచి గుర్తింపు తీసుకురావడంలో ఎస్.డి.ఎం సుభాని సీపీఆర్వో హోదాలో తమదైన పాత్రను పోషించారని కొనియాడారు. ముఖ్యంగా కమ్యూనికేషన్ మాధ్యమాలైన కరపత్రాలు పోస్టర్లు సోషల్ మీడియా హ్యాండిల్స్ వారం వారం సింగరేణి స్రవంతి వంటి అనేక కార్యక్రమాలను సమర్ధంగా నిర్వహిస్తూ ద్విముఖ కమ్యూనికేషన్ ను విజయవంతంగా నిర్వహిస్తున్నందుకు గుర్తింపుగా ఈ అవార్డును సింగరేణి సీపీఆర్వో ఎస్.డి.ఎం సుభానికి బహూకరిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. దేశంలో బొగ్గు పరిశ్రమల్లో సింగరేణి సంస్థ ప్రజా సంబంధాలు ఆదర్శ ప్రాయంగా ఉన్నాయని ప్రజా సంబంధాల విభాగంలో గల అన్ని రకాల మాధ్యమాలను సింగరేణి పబ్లిక్ రిలేషన్స్ శాఖ సమర్థంగా వినియోగిస్తూ వస్తోందని నిర్వాహకులు కొనియాడారు.

**సీఎండీ ఎన్. బలరామ్ అభినందనలు...**

ఎస్ డి ఎం సుభానికి జాతీయ స్థాయిలో ఉత్తమ పిఆర్ మేనేజర్ అవార్డు రావడం పట్ల సంస్థ సీఎండీ ఎన్. బలరామ్ తన అభినందనలు తెలిపారు. ఇది సింగరేణిలో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ఎప్పటికప్పుడు కార్మికులకే కాకుండా ప్రజలకు తెలియజేయడంలో సింగరేణి ప్రజా సంబంధాల శాఖ చేస్తున్న కృషికి లభించిన గుర్తింపు అని ప్రశంసించారు. అంతర్జాతీయ స్థాయికి సింగరేణిని తీసుకెళ్లాలన్న లక్ష్యాలకు అనుగుణంగా కార్మికులను సన్నద్ధం చేయడంలో ప్రజా సంబంధాల విభాగం మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు.

# రైతులకు ఎరువులు అందేలా చేయాలని కోరుతూ ఏవో కిరణ్మయికి వినతిపత్రం అందజేత



**కరీంనగర్ (గన్నేరువరం)- నేటి ప్రభాత సూర్య:** మండలంలో కేంద్రంలో %దీ=చా% ఆధ్వర్యంలో రైతు వేదిక ముందు నిరసన తెలిప, ఏవో కిరణ్మయికి వినతిపత్రం అందజేసిన అధ్యక్షుడు గంప వెంకన్న. ఏవో మాట్లాడుతూ రామగుండం ఎరువుల కర్మాగారంలో సాంకేతిక లోపంతో ఎరువుల తయారీ కాకపోవడం మూలంగా కొరత ఏర్పడిందని, ఇప్పుడు ఆ సమస్య లేదని ఉచిత రవాణా ఉన్న సొసైటీలు, గ్రోమోర్ సెంటర్లకు యూరియా రవాణా జరుగుతుందని అన్నారు. రైతులు ఎరువుల కోసం ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు.

# తల్లిపాలే శిశువులకు రోగనిరోధక శక్తిని పెంచుతాయి

**వైద్యురాలు మానస**



**మంచిర్యాల జిల్లా :నేటి ప్రభాత సూర్య: క్యాతన్ పల్లి, ఆగష్టు 7:** క్యాతన్ పల్లి మున్సిపాలిటీ పరిధిలోని బి జోన్ సెంటర్‌లో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం తల్లిపాల విశిష్టతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మానస ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "తల్లిపాలు శిశువులకు మొదటి వ్యాక్సిన్ లాంటివి. ఇవి శిశువులకు అవసరమైన పోషకాలు అందించడమే కాకుండా, వారి రోగనిరోధక శక్తిని పెంపొందిస్తాయి," అని తెలిపారు. ముర్రుపాలు, తల్లిపాల ప్రాముఖ్యతపై సమగ్రంగా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొని తల్లిపాల ప్రాముఖ్యతపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రైతు సోదరులకి ముఖ్య సమాచారం

**షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్ (ఆగస్టు7)**



కేశంపేట్ మండల పరిధిలోని గ్రామాల రైతులకు అవసరమైన యూరియా ఎరువు అందు బాటులోకి వచ్చింది. గురువారం 450 బ్యాగులు పిఎసిఎస్ కొత్తపేట కార్యాలయానికి దిగుమతి చేశారు. ప్రభుత్వం సబ్సిడీ ధరపై అందిస్తున్న ఈ యూరియాను వ్యవసాయ పనుల నిమిత్తం మాత్రమే వినియోగించాల్సిందిగా కోరుతున్నారు. యూరియా కావలసిన రైతు సోదరులు తమ ఆధార్ కార్డ్ లేదా వ్యవ సాయ పట్టా పాస్ బుక్‌తో పాటు వచ్చి యూరియా తీసుకెళ్లవచ్చు. రైతు సోదరులు దయచేసి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, మద్దతు ధరలకు పంటల ఉత్పత్తిని పెంచే దిశగా ముందడుగు వేయగలరని. వ్యవసాయ అధికారి శిరీష తెలిపారు..




# ఒక్క సీసీ కెమెరా.. 100 మంది పోలీసులతో సమానం

### ఇబ్రహీంపట్నం ఏసిపి కెవిపి రాజు



**యాచారం నేటి ప్రభాత సూర్య ( ఆగస్టు 07):** ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని ఇబ్రహీంపట్నం ఏసిపి కెవిపి రాజు, యాచారం సీఐ నందీశ్వర్ రెడ్డి అన్నారు. గురువారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల పరిధిలో తక్కల్లపల్లి గ్రామంలో రాజరాజేశ్వరి పౌల్ట్రీ కంపెనీ సహకారంతో ప్రధాన వీధుల్లో, చౌరస్తాలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. శాంతిభద్రతలు కాపాడేందుకు సీసీ కెమెరాలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. నేరాలు దొంగతనాలు నివారించేందుకు అవకాశం ఏర్పడుతుందన్నారు. గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు సహకరించిన వారందరికీ ఇబ్రహీంపట్నం ఏసిపి, కెవిపి రాజు, యాచారం సీఐ నందీశ్వర్ రెడ్డి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఉయ్యాల మధు, ఎస్సై సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ గడల మాధవి మల్లేష్, మాజీ సర్పంచ్ కంబాలపల్లి సంతోష, సెక్రటరీ గోపాల్, రామాచారి, తోకల శంకరయ్య, జనార్ధన్ కంబాలపల్లి బుచ్చయ్య, కోరే జగదీశ్వర్ రావు, తులసి, కంబాలపల్లి కృష్ణ, మల్కాపురం కృష్ణ, పంబాలి, మల్లయ్య, జుట్టె రాములు, పంతం సంజీవం ,కంబాలపల్లి అరుణ్ కుమార్, పడకంటి నితిన్ కుమార్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ పగడాల శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# 'దానం చేసిన భూమిని మళ్లీ అడుగుతున్నారు'

### - భీమారం మండలంలో ఆలయ భూవివాదం కలకలం



**మంచిర్యాల జిల్లా, ఆగష్టు 7 నేటి ప్రభాత సూర్య**
భీమారం మండలానికి చెందిన బోయగూడెం కాలనీలో మైసమ్మ ఆలయ భూమి వివాదం గ్రామంలో కలకలం రేపుతోంది. గ్రామస్తుల కథనం ప్రకారం, సంవత్సరాల క్రితం కాలనీలోని కొంత భూమిని ఓ కుటుంబం మైసమ్మ ఆలయం నిర్మాణార్థం దానం చేసింది. ఆ భూమిలోనే గ్రామస్తులు తమ సొంత డబ్బులతో మైసమ్మ ఆలయాన్ని నిర్మించి, భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తూ వస్తున్నారు.అయితే తాజాగా ఆ భూమిని దానం చేసిన కుటుంబానికి చెందిన వారసులు వచ్చి, "ఈ భూమి మావారి పేరిట ఉంది, మీరు ఎలా ఆలయం కట్టారు?" అని ప్రశ్నిస్తూ, ఆలయాన్ని వెంటనే కూల్చేయాలంటూ డిమాండ్ చేస్తున్నారు. దీంతో గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు."అప్పట్లో మీ కుటుంబమే స్వచ్ఛందంగా దేవాలయ నిర్మాణం కోసం భూమిని ఇచ్చింది. ఆలయ నిర్మాణం జరుగుతుంటే ఎటువంటి అభ్యంతరం చెప్పలేదు. ఇప్పుడు తరాల తరువాత వచ్చి ఇది మా భూమి అంటుంటే ఎలా?" అంటూ స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆలయాన్ని కూల్చేయాలన్న ప్రయత్నం దేవుళ్లపై అవమానంగా భావిస్తున్నామని, అలాంటి చర్యలను ఊరించబోమని హెచ్చరిస్తున్నారు. ఇదిలా ఉండగా, గ్రామంలో ఈ ఘటనకు సంబంధించి ఉద్రిక్తత ఏర్పడిన నేపథ్యంలో, అధికారులు తక్షణమే చేసి విచారణ చేపట్టాలంటూ గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. డెకడేశ్ నుంచి ఉన్న దేవాలయాన్ని ఇప్పుడిలా ప్రశ్నించడాన్ని మానవతా దృక్పథంతోనైనా, న్యాయబద్ధంగా అయినా సమర్థించలేమంటూ పలువురు పెద్దలు అభిప్రాయపడ్డారు.

# బీఆర్ఎస్ నాయకుల వ్యాఖ్యలపై కాంగ్రెస్ తీవ్ర ప్రతిస్పందన

### షాద్ నగర్‌లో అభివృద్ధి కార్యక్రమాలపై .. విమర్శలు తగవు

### - పట్టణ కాంగ్రెస్ నేతలు

**షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్, (ఆగస్టు 7):**
బీఆర్ఎస్ పార్టీ నాయకుల విమర్శలపై షాద్ నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఘాటుగా స్పందించింది. స్థానిక బీఆర్ఎస్ అధ్యక్షుడు నటరాజ్ చేసిన వ్యాఖ్యలు అనవసరమైనవని, అభివృద్ధిపై విమర్శలు చేసే ముందు వాస్తవాలు తెలుసుకోవాలని కాంగ్రెస్ నేతలు హితవు పలికారు.గురువారం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కే. చెన్నయ్య ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో జరిగిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నాయకత్వంలో నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. రోడ్లు, అంగన్వాడి కేంద్రాలు, మౌలిక వసతుల కల్పనలో సమగ్రమైన అభివృద్ధి సాధించామని తెలిపారు.ప్రజల ఆశీస్సులే మా బలం అని అన్నారు. పార్టీకి చెందిన నాయకులు ముబారక్ అలీ ఖాన్, రాజేందర్ రెడ్డి, అందే మోహన్, దిలీప్, షరీఫుద్దీన్ తదితరులు మాట్లాడుతూ... ఇతరులు విమర్శలకే పరిమితమవుతున్న వేళ, మేము అభివృద్ధి మీద దృష్టి పెడుతున్నాం. ప్రజల సమస్యలను నేరుగా ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించడమే మాకు ముఖ్యం అని పేర్కొన్నారు.ప్రైవేట్ సైన్యాలు కాదు %-% ప్రజల మద్దతే మా బలం,కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజల మధ్య ఉంటారు, ప్రభుత్వ కార్యాలయాలు లేదా ఇతర మార్గాల్లో ప్రభావం చూపించేందుకు ప్రయత్నించరు. అభివృద్ధి కింద 29 కోట్ల పనులు జరుగుతున్నాయి. అదే ఎందుకు కొందరికి కంటగింపవుతుందో అర్థం కావడం లేదు" అని వారు వ్యాఖ్యానించారు.

**ఆహ్వానం ,ఆరోపణలకు బదులుగా చర్చకు సిద్ధం**
వివాదాస్పద వ్యాఖ్యలకు బదులుగా బహిరంగ చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని, అభివృద్ధి ఎవరు చేశారు, ఎవరు చేయలేదు అనే అంశాలపై ఆధారాలతో మాట్లాడేందుకు తాము వెనుకాడబోమని కాంగ్రెస్ నేతలు స్పష్టం చేశారు. ఈ ప్రెస్ మీట్ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య, మాజీ కౌన్సిలర్ రాజేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముబారక్ అలీ ఖాన్, ఖదీర్, పటేల్ రోడ్ షేర్పద్దిన్, నీరటి వాసు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



# వరుసగా మూడు రోజులు సెలవులు

- మూడు రోజులు శుభకార్యాలు
- విద్యార్థుల్లో ఆనందోత్సవం
- సెయింట్ గ్రీ గొరియస్ పబ్లిక్ స్కూల్లో ఘనంగా రక్షాబంధన్







**యాచారం నేటి ప్రభాత సూర్య ( ఆగస్టు 07):** నేటి నుండి వరుసగా మూడు రోజులుగా సెలవులు రావడంతో విద్యార్థులు గంతులేస్తూ, ఆనందోత్సవంలో మునిగిపోయారు. పాఠశాలలకు యజమాన్యాలు సెలవులు ప్రకటించారు. 2025వ సంవత్సరంలో శ్రావణమాసంలో రెండవ శుక్రవారం, వరలక్ష్మీ వ్రతం, పవిత్రమైన రోజు, లక్ష్మీదేవి ఆరాధించడం, హిందూ సాంప్రదాయంగా తెల్లవారుజామున నుండి ఇంటిని శుభ్రం చేసుకుని పూజ కార్యక్రమం చేయడం మంచి జరుగుతుందని భక్తుల విశ్వాసం. శనివారం రోజున రాఖీ పండుగ.. అక్కాచెల్లెళ్లు, అన్నదమ్ములకు హిందువులలో పవిత్రమైన రోజు, అదే రోజు వేలాదిమంది వధూవరుల, వివాహాలు జరుగుతున్నాయి.ఆది వారం సాధారణ సెలవు, ఈ మాసంలో విద్యార్థులకు సెలవులు వచ్చినప్పటికీ ఇంత గొప్ప శుభ కార్యాలు దిగ్విజయంగా జరగాలని పలు వురు మేధావులు, ప్రజలు, కోరారు.

**సెయింట్ గ్రీ గోరియస్ పబ్లిక్ స్కూల్లో ఘనంగా రక్షాబంధన్**
ప్రిన్సిపల్ ఆంటోనీమండల పరిధిలోతక్కలపల్లి సమీపంలో బాల గ్రామ్, సెయింట్ గ్రీ గోరియస్ పబ్లిక్ స్కూల్లో చిన్నారి విద్యార్థులకు మణికట్టుకు రాఖీ కట్టి ప్రతి సంవత్సరం ఈ రక్షాబంధన్ , స్నేహ పూర్వకంగా, విద్యార్థులలో బాగా చదవాలని తల్లి దండ్రులకు మంచిపేరు తీసుకురావాలని కోరుకున్నారు.

# మైనార్టీలకు 10% రిజర్వేషన్: కాంగ్రెస్-బీఆర్ఎస్ గుప్త ఒప్పందంపై బీజేపీ ఆగ్రహం





**మందమర్రి, ఆగస్టు 7 నేటి ప్రభాత సూర్య**
తెలంగాణలో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించనున్న కాంగ్రెస్ ప్రభుత్వ ప్రతిపాదనలో మైనార్టీలకు 10% రిజర్వేషన్లు ఇవ్వాలన్న ప్రకటనపై బీజేపీ తీవ్రస్థాయిలో స్పం దించింది. బీసీ రిజర్వేషన్ల పేరిట మైనార్టీలకు హక్కులు కట్టబెట్టే కుట్రలో కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి పన్నుతున్న కుట్రను బహిర్గతం చేయాల్సిన అవసరం ఉందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు పేర్కొన్నారు. మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలో బీజేపీ నిర్వహించిన బహిరంగ సభలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, "ఒకవైపు బీసీలకు న్యాయం చేస్తామన్న నినాదాలు చేస్తూ, మరోవైపు మైనార్టీలకు వాటిలో భాగం కట్టబెట్టాలనే చర్చలు రహస్యంగా జరుపుతున్నారు. ఇది బీసీ హక్కులపై దాడిగా, ప్రజలను మోసగించడంగా భావించాలి," అని విమర్శించారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన బీసీ రిజర్వేషన్ పెంపు ప్రకటన వెనుక ఉన్న అసలు లక్ష్యం ప్రజల దృష్టికి తీసుకురావాల్సిన బాధ్యత ప్రతిపక్షాలపై ఉందని ఆయన హితవు పలికారు. "బీఆర్ఎస్, కాంగ్రెస్ లు రెండూ ముస్లింల ఓట్లు సాధించేందుకు మతపరమైన రిజర్వేషన్లను రాజకీయం చేస్తున్నాయి. ఇది రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమైన చర్య," అని ఎన్. రాంచందర్ రావు అన్నారు.అలాగే, ఎన్నికల సమీపంలో ప్రజల మద్దతు కోల్పోతున్న ఈ రెండు ప్రధాన పార్టీలు తమ పరాజయాన్ని దాచిపెట్టేందుకు ఇలాంటి నిర్ణయాలను తీసుకుంటున్నాయని ఆరోపించారు. బీసీలకు న్యాయమైన వాటా లభించాలన్న బీజేపీ నిబద్ధతను స్పష్టం చేస్తూ, ఈ అంశంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు పార్టీ రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపట్టనున్నట్లు ఆయన ప్రకటించారు.ఈ సభలో పలువురు బీజేపీ స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రభుత్వం తక్షణమే బీసీ, మైనార్టీ రిజర్వేషన్ అంశంలో పారదర్శకంగా ప్రకటన చేయాలని వారుడిమాండ్ చేశారు.

# అయోధ్య సేవలు చిరస్మరణీయం

### డాక్టర్ ఆచార్య మద్దెల శివకుమార్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా(నేటి ప్రభాత సూర్య):**
సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ దివంగత బొల్లోజు అయోధ్య చారి ఆకస్మిక మరణం పట్ల ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ సంతాపం సానుభూతిని తెలియజేస్తూ గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా మద్దెల మాట్లాడుతూ అయోధ్య ఒక సామాన్య కూలీ కుటుంబం నుండి జన్మించి అభ్యుదయ భావాలతో మొక్కవోని దీక్షతో కఠోర పరిశ్రమతో పోరాట పటిమతో సిపిఐ పార్టీలో అంచెలంచలుగా ఎదిగి ప్రస్తుతం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా ఉన్నతమైన స్థాయిలో సేవలందిస్తూ జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ గా కూడా కొనసాగి కార్మిక కర్షక పేద వర్గాల కోసం బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం కృషి చేయడం జరిగిందన్నారు. పోరాట యోధుడిగా సుదీర్ఘకాలంగా కమ్యూనిస్టు పార్టీలో సేవలందిస్తూ నిబద్ధత నిజాయితీ నికార్సైన నాయకుడిగా అందరి హృదయాలలో స్థానం సంపాదించిన దివంగత అయోధ్య మరణం ప్రజా ఉద్యమాలకు వామ పక్ష ఉద్యమాలకు తీరని లోటని అన్నారు. తాను అశ్వాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేసినప్పుడు అయోధ్య పరిచయమైనట్లు తెలిపారు.
అయోధ్య అకాల మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని వారి కుటుంబ సభ్యులకు తీవ్ర సంతాపాన్ని సానుభూతిని తెలియజేస్తున్నట్లు మద్దెల శివకుమార్ పేర్కొన్నారు.సంతాపాన్ని వారిలో ఆచార్య డాక్టర్ మద్దెలతో పాటు సంఘ నాయకులు మాజీ జెడ్పిటిసి సభ్యులు గిడ్ల పరంజ్యోతి రావు, ఆదివాసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వాసం రామకృష్ణ, అపరబాలు అల్లిశంకర్, సినీ నటులు తాండూర్ ధనరాజ్, చిరంజీవి సేవా సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బి.విల్సన్ బాబు, గిరిజన సంక్షేమ సంఘం జిల్లా నాయకులు లావుడియా సత్యనారాయణ, గుగులోత్ కృష్ణ, బోడ గణేష్, క్రిస్టియన్ మైనార్టీ నాయకులు జోసఫ్, ముస్లిం మైనారిటీ నాయకులు తోట పాషా తదితరులు ఉన్నారు.

# షాద్ నగర్ ఎంపీడీవో ఆఫీసు ఆవరణలోని షాపుల వేలం

- దరఖాస్తుల గడువు ఈనెల 11వ తేదీ వరకు
- 12వ తేదీన సీల్డ్ టెండర్ల ద్వారా వేలం నిర్వహణ

**షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్, (ఆగస్టు 7):**



షాద్ నగర్ పట్టణం లోని మండల ప్రజా పరిషత్ (ఎంపీడీవో) కార్యాలయ ఆవరణ లో ఉన్న దుకాణ సముదాయాన్ని అద్దెకు ఇవ్వడాన్ని లక్ష్యంగా పెట్టుకొని షాపుల కేటాయింపు కోసం సీల్డ్ టెండర్ ప్రక్రియ ప్రారంభమైంది. ఈనేపథ్యంలో దరఖాస్తుల స్వీకరణ గడువు ఆగస్టు 11 తేదీ వరకు మాత్రమే ఉంటుందని షాద్ నగర్ ఎంపీ డీవో బన్సిలాల్ తెలిపారు. తదుపరి 2025 ఆగస్టు12న సీల్డ్ టెండర్ల విధానంలో వేలం నిర్వహించి, అర్హులైన అభ్యర్థు లకు దుకాణాలు కేటా యించను న్నట్లు ఆయన వెల్లడించారు.వేలంలో పాల్గొనదలచిన అభ్యర్థులు ఎం పీడీవో, లేదా ఎంపీపీ ఫరూఖ్‌నగర్ పేరుపై రూ. 1000/- విలు వైన డిమాండ్ డ్రాఫ్ట్ (డిడి) సమర్పించాల్సి ఉంటుంది. దరఖాస్తు ఫారం, ఇతర వివరాలను ఎంపీడీవో కార్యాలయం నుంచే స్వీకరిం చవచ్చు. షాద్ నగర్ ,ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని 47 గ్రామా ల నివాసితులకే పరిమితమై ఉంటుంది అని అధికారులు స్పష్టం చేశారు.

# షాద్ నగర్ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కీలక మలుపు

### - సిట్ విచారణకు హాజరైన కాంగ్రెస్ నాయకులు బాబర్ ఖాన్, కృష్ణారెడ్డి, రఘునాయక లను జూబ్లీహిల్స్ ఏసిపి పి. వెంకటగిరి విచారణ జరిపించారు.



**షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్, (ఆగస్టు 7):**
తెలంగాణను కుదిపేసిన ఫోన్ ట్యాపింగ్ కేసులో షాద్ నగర్ నియోజకవర్గానికి సంబంధించి కీలక పరిణామం వెలుగులోకి వచ్చింది. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ రాజకీయాలను ప్రభావితం చేసే ఉద్దేశంతో ఫోన్ ట్యాపింగ్ జరిగినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.తాజాగా, సిట్ అధికారుల నోటీసుల మేరకు కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు మరియు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ బాబర్ అలి ఖాన్, కృష్ణారెడ్డి, రఘు నాయక్‌లు ఈ నెల 6వ తేదీన జూబ్లీహిల్స్ ఎసిపి కార్యాలయంలో విచారణకు హాజరయ్యారు. క్రైమ్ నం.243/2024.. కేసులో విచారణ కొనసాగుతోంది. జూబ్లీహిల్స్ ఏసిపి పి. వెంకటగిరి సమక్షంలో సిట్ అధికారులు వారి నుండి వివరాలు సేకరించినట్లు సమాచారం. వీరి ఫోన్లు ట్యాపింగ్‌కు గురైనట్లు, (ఆనాడు ప్రతిపక్ష నేతగా ఉన్న,) స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అనుచరులు, ఆయనతో ఆర్థిక సంబంధాలు ఉన్నవారికి సంబంధించిన సమాచారాన్ని గూఢచర్యం ద్వారా సేకరించారని విశ్వసనీయ సమాచారం అందుతోంది.ఈ వ్యవహారంపై సిట్ విచారణ వేగంగా సాగుతోంది, కీలక ఆధారాలు అధికారుల దృష్టికి వచ్చినట్లు సమాచారం. ఫోన్ ట్యాపింగ్ వెనుక ఉన్న వ్యక్తులు, వారి లక్ష్యాలు, మరియు పొందిన ప్రయోజనాలపై దర్యాప్తు కొనసాగుతోంది. ఈ చర్యలు ఎవరెవరి హక్కులను ఉల్లంఘించాయి..? ఎవరి ఆదేశాలతో జరిగాయి..? అన్న అంశాలపై మరింత లోతుగా పరిశీలన జరుగుతోంది..

# యూరియా కొరతకు కాంగ్రెస్ నాయకులే కారణం: గంప వెంకన్న

- రైతులకు ఎరువులు అందించలేని చేతగాని ప్రభుత్వం కాంగ్రెస్..
- మండలంలో బైక్ ర్యాలీ... రైతు వేదిక ముందు నిరసన
- సమయపాలన పాటించని వ్యవసాయ అధికారులు



**కరీంనగర్ (గన్నేరువరం)- నేటి ప్రభాత సూర్య:**
తెలంగాణలో రైతులకు సరిపడా ఎరువులను అందించలేని చేతగాని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు గంప వెంకన్న ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం మండల కేంద్రంలో బైక్ ర్యాలీ తో రైతు వేదిక వద్దకు చేరుకొని నిరసన కార్యక్రమం చేపట్టారు. ఉదయం 11 గంటల అయినప్పటికీ రైతు వేదికలో ఏ ఒక్క సిబ్బంది లేకపోవడంతో గంప వెంకన్న ఏవో కిరణ్మయికి ఫోన్ చేసి విషయం తెలుపగా తాను దారిలో ఉన్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసపూరిత వాగ్దానాలతో నాశనం చేసిందని, కనీసం ఎరువులు అందించడం లేదని, మండలంలోని చెరువులు కాలువలు నీరు లేక వెలవెల పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కెసిఆర్ పాలనలో కాళేశ్వరం ప్రాజెక్టు తో గన్నేరువరం మండలం సస్యశ్యామలంగా మారిందని, అప్పుడు ఎరువుల కొరత లేదని కొనియాడారు. నేడు కాంగ్రెస్ నాయకులు, వ్యవసాయ అధికారుల నిర్లక్ష్యంతో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. రైతు వేదికలు అలంకారప్రాయంగా మిగిలిపోయాయని వ్యవసాయ అధికారులు కనీసం సమయపాలన పాటించడం లేదని, జిల్లా అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్న వ్యవసాయ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తక్షణం ప్రభుత్వం రైతులకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉంచాలని లేని పక్షాన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.
బి ఆర్ ఎస్ నాయకులు కొంత సమయం నిరీక్షణ తర్వాత ఏవో కిరణ్మయి రైతు వేదికకు రాగా ఆమెకు వినతి పత్రం అందజేసి రైతులకు ఎరువులు అందేలా చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఏవో కిరణ్మయి మాట్లాడుతూ...... రామగుండం ఎరువుల కర్మాగారంలో సాంకేతిక లోపంతో ఎరువుల తయారీ కాకపోవడం మూలంగా కొరత ఏర్పడిందని, ఇప్పుడు ఆ సమస్య లేదని ఉచిత రవాణా ఉన్న సొసైటీలు, గ్రోమోర్ సెంటర్లకు యూరియా రవాణా జరుగుతుందని అన్నారు. రైతులు ఎరువుల కోసం ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు నేత సుధాకర్, మీసాల ప్రభాకర్, కొట్టే భూమయ్య, గుండా రాజు, నేలపట్ల శంకర్, సమ్మెట అనిల్, బొడ్డు శ్రీనివాస్, గంప మహేష్ అధిక సంఖ్యలో బిఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

